మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానం..!

టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్.. జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 21 ప్రభాతవార్త : క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానమని టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఒబేదుల్లా కొత్వాల్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధర్మ గ్రంథాల సారం ఒక్కటే నని అన్నారు. ఏసుక్రీస్తు సందేశాలను ఆచరించిన వారి జీవితాలు సుఖమయంగా గడుస్తాయన్నారు. బైబిల్ మానవ జీవితానికి ఒక గౌడ్ లాంటిదన్నారు. సేవాభావానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చే క్రైస్తవ సమాజం ఆదర్శనీయం అన్నారు. పరోపకారం, ప్రాణుల పట్ల సేవాభావం కలిగి ఉండడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. టిపిసిసి అధికార ప్రతనిధి హర్ష వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి దూతగా వచ్చిన ఏసుక్రీస్తు ప్రపంచానికి శాంతిని బోధించినట్లు తెలి పారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ, అనురాగం యావత్ ప్రపంచానికే ఆదర్శమన్నారు. సీనియర్ నాయకుడు ఎన్‌పి వెంకటేష్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షురాలు బెక్కరి అనిత, మీడియా కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు అజ్మత్ అలీ, నాగరాజు, ఫహీం, టైటస్ రాజేందర్, సునీల్, ఖాదర్, చిన్నరాజు, నాగభూషణం, బాబుమియా, కన్నా, సుజాన్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పార్లమెంట్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రానున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ కే.సీతారామారావు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఆయన గురువారం సందర్శించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జి ఆర్డీఓ రాంరెడ్డి, జిల్లా కో-ఆప్‌రేటివ్ అధికారి పత్యనాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామికుమార్, సివిల్ సప్లై డీఎం బాలరాజు, మార్కెటింగ్ అధికారిణి బాలమణి, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, డీటీ రఘు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెరుగుతున్న కోవిడ్ కేసులతో అలర్ట్‌గా ఉండండి..

నారాయణపేట ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 21 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సూచనల మేరకు వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్త వేరియంట్ జెన్‌వన్ వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో శబరిమలైకు వెళ్లే భక్తులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా మక్తల్ పడమటి ఆంజనేయస్వామి జాతర మహోత్సవం అదేవిధంగా ఈ నెల నుండి దాదాపు రెండు నెలల వరకు నియోజకవర్గంలో ఉండే అన్ని గ్రామాలలో కందూర్లు, జాతర్లు, ఉర్సులు చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి అప్రమత్తంగా ఉండాలని మక్తల్ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ప్రజా ఆరోగ్య శాఖ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోవిడ్ 19 ఎదుర్కొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉన్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం కూడా లేదని స్థానికంగా ఉండే డాక్టర్‌లందరు కూడా తగు జాగ్రత్తలు ప్రజలకు సూచిస్తూ ముందస్తు జాగ్రత్తలు ప్రారంభించాలని డాక్టర్లను ఆదేశించారు.

రాహుల్‌గాంధిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి..

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు

మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు21 ప్రభాతవార్త: పార్లమెంట్ నుంచి బహిష్కరించబడిన కాంగ్రెస్ ఇండియా కూటమి ఎంపిలు ఉపరాష్ట్రపతిని అవహేళన చేస్తూ పార్లమెంట్ వెలుపల చేసిన విన్యాసాలను కాంగ్రెస్ నాయకుడు పార్లమెంట్ మెంబర్ రాహుల్‌గాంధి తన సెల్‌ఫోన్‌లో విడియో తీయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు అన్నారు. సంఘటనను నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో అఘాయిత్యానికి పాల్పడిన అంశంపై ఎంక్వయిరీ చేసి నిజనిజాలు బయటపడితే దాని వెనకాల ఉన్నవారు ఎవరన్నది దేశ ప్రజలకు తెలుస్తుందని కాంగ్రెస్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వారి వ్యవహారాన్ని చూస్తుంటే పార్లమెంటులో అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తులను కాంగ్రెస్ పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారి వెనకాల ఎంత మంది పెద్దలు ఉన్న వదిలిపెట్టేది లేదని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. గౌరవప్రదమైన సభా మర్యాదను ఉల్లంఘించి సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వారించది పోయి వారికి వత్తాసు పలుకుతూ విడియోలు చిత్రీకరించిన రాహుల్‌గాంధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధ్యక్షులు ఎస్.పాండురంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు రాజుగౌడ్, జిల్లా కార్యాల ప్రముఖ సుబ్రహ్మణ్యం, శ్రీశైలం యాదవ్, భూషణ్‌యాదవ్, యాదయ్య, రాజేష్, కమలేకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బిజెపి శ్రేణులు

23న మన్యంకొండలో వైకుంఠ ఏకాదశి వేడుకలు..

దేవరకద్ర, డిసెంబరు 21 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 23న వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి వేడుకలు జరుగనున్నాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆ రోజు దేవస్థానంలో ఉదయం 6లకు స్వామి వారికి శేషవాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అలాగే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం 6.30నుండి సాయంత్రం 6 వరకు భక్తులకు స్వామి వారి వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం ఉంటుందని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజులు తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



కోవిడ్ అలర్ట్..!

- మళ్లీ కోరలు చాస్తున్న కరోనా..
- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం..
- హైదరాబాద్‌లో కేసులు నమోదుతో ఆందోళన
- జిల్లాలకు పొంచి ఉన్న ముప్పు..
- ఇప్పటికే ఎలాంటి పాజిటివ్ జీరో..
- మాస్క్ తప్పనిసరి అంటున్న వైద్యులు



మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ప్రపంచాన్ని కుదిపేసిన కొవిడ్ భూతం మళ్లీ సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. గత కొన్ని నెలలుగా బ్రేక్ ఇచ్చినా మళ్లీ కొవిడ్ అనే పదం వినిస్తుండడం జనాలు ఆందోళన చెందుతున్నారు. గత వారం కిందట కేరళలో వెలుగుచూసిన కొవిడ్ జేఎన్-1 వేరియంట్ కేసులు హైదరాబాద్‌లోనూ నమోదు కావడంతో రాష్ట్రం వైద్యశాఖను అప్రమత్తం చేసింది. ఈమేరకు కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కొవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్ అప్రమత్తతపై జిల్లాల కలెక్టర్లకు సూచనలు చేసింది. ఈక్రమంలో ఆయా జిల్లా దవాఖానల్లో ప్రత్యేక వార్డుల ను ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఆర్టీపీసీఆర్, ర్యాపిడ్ టెస్టుల సంఖ్యను కూడా పెం చనున్నారు.

పరీక్షలు నిర్వహిస్తేనే..

అయితే గతంలోనూ కొవిడ్ భూతం జనజీవనాన్ని స్తంభింపజేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల కేరళలో కేసులు నమోదు కావడంతోపాటు కొత్త వేరియంట్ అందరినీ కలవరపెడుతున్నది. ఈ వేరియంట్ ప్రభావంతో ప్రాణాలకు ముప్పు పొంచి ఉండడంతో భయాందోళన చెందుతున్నారు. అయితే కేసులు నమోదు కాకుండా వ్యాప్తిని అరికట్టాలంటే కేవలం పరీక్షలు పెంచడమే ఏకైక మార్గమని అధికారులు భావిస్తున్నారు. దీంతోపాటు శబరిమళ వెళ్లి వచ్చిన భక్తుల వివరాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో పాజిటివ్ కేసులు నమోదు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను అలర్ట్ చేసింది. జిల్లాలో టెస్టుల సంఖ్య పెంచాలని సూచించింది. ఎలాంటి విపత్తు ఏర్పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించింది. ఈమేరకు కలెక్టర్ల స్థాయిలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని దవాఖానలో టెస్టుల కిట్లు, మాస్కులు, సంబంధిత పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

అప్రమత్తత అవసరం..

కొవిడ్ వ్యాప్తి తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బయటికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి మాస్కు ధరించాలని చెబుతున్నారు. అయితే వాతావరణం దృష్ట్యా మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో దవాఖానకు కిటకిటలాడుతున్నారు. శ్వాససంబంధమైన వాధ్యులతోపాటు సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్నది. ఈక్రమంలో ఏది కొవిడ్ వైరస్, ఏదీ కాదు అని తెల్చుకోలేకపోతున్నారు. అయితే రెండు, మూడు రోజులకు మించి దగ్గు, శ్వాస సంబంధమైన ఇబ్బంది కలిగితే తప్పనిసరి టెస్టులు చేయించుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం జేఎన్-1 కొవిడ్ వేరియంట్ వ్యాపిస్తున్న నేపథ్యంలో దగ్గుజలుబు ఉన్న వారు ఇంటికే పరిమితం కావాలని సూచిస్తున్నారు. కొత్తవైరస్ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలంటున్నారు.

ఇప్పటికీ పాజిటివ్ కేసులు లేవు..

మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ప్రధాన దవాఖానలో ప్రత్యేక కొవిడ్ వార్డు ఏర్పాటు చేశాం. వైరస్‌ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల సిద్ధంగా ఉన్నాం. కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు, ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహిస్తాం. ఇప్పటికీ ఏడుగురికి టెస్టులు నిర్వహిస్తే ఎలాంటి పాజిటివ్ రాలేదు. ప్రజలు అప్రమత్తంగా ఉండడం ఎంతైనా అవసరం. బయటకు వెళ్లినప్పుడు మాస్కు ధరించి ప్రయాణాలు కొనసాగిస్తే మంచిది.

– డా. జీవన్, మహబూబ్‌నగర్ జనరల్ ప్రధాన దవాఖాన, సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్

రాజకీయ రగడలో బీరప్పగుడి..!!

- పోతులమడుగు కురుమలకు గుడి జాగా నైజాం ఇనాం.. - పలువురు పట్టాదారులు మారిన వైనం..

భూత్పూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : బీరప్పగుడి రాజకీయ రగడలో రగిలిపోతోంది. బీసీ తెగలో ఓ వర్గానికి చెందినవారు బీరప్పను తమ ఇంటిదైవంగా భావిస్తారు. నాటి నైజాం ప్రభువు పోతులమడుగు గ్రామ కురుమ యాదవులకు ఇనాంగా ఇచ్చినట్లు ఆ గ్రామ పెద్దలు చెబుతున్నారు. భూత్పూర్ పట్టణ శివారులో ఉన్న మునిరంగస్వామి దేవాలయానికి సమీపంలో జాతీయ రహదారి-44కి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్లు 131, 132, 133లలో నాల్గెకరాలు, 21ఎకరాల భూములలో కొన్ని ఎకరాలు నైజాం ప్రభువు ఇనాంగా ఇవ్వగా సదరు పోతులమడుగు గ్రామస్తులు ఇక్కడ తమ ఆరాధ్యదైవమైన బీరప్పకి ఇక్కడి చిన్నపాటి గుడిని నిర్మించి పెళ్ళిళ్లు, పండుగలు, ప్రత్యేక పర్వదినాలలో ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ శక్తికొలదీ కొలిచేవారట. కొంతకాలానికి ఇట్టి స్థలాన్ని గుడికి సంబంధించిన జాగాను మినహాయించి ఇతరులకు అమ్ముకొన్నారట. ఇట్టి స్థలాన్ని అమిస్తాపూర్‌కు చెందిన ఇదే సామాజిక వర్గానికి చెందిన కొందరు కొనుగోలు చేసి గుడిని పునరుద్ధరించినట్లు నాటి ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అప్పటి నుంచి బీరప్పగుడికి భక్తుల తాకిడి పెరినట్లు తెలుస్తోంది. దాదాపుగా 150 ఏళ్ల చరిత్ర ఉన్న బీరప్పగుడి రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మలా మారిందని కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు చేసినవారు రియల్టర్లకు అమ్ముకోగా నాటి నుంచి నేటి వరకు గుడి విధ్వంసానికి గురైనట్లు తెలుస్తోంది. గుడిపై అధికారం కల్గిన పోతులమడుగు, గోపన్నపల్లి గ్రామాలకు చెందిన కురుమ, యాదవులు, గొర్రెల కాపరుల సంఘాల సభ్యులు తమ ఆరాధ్యదైవమైన బీరప్పగుడి స్థలం మినహా మిగతా భూమిని రియలర్టర్లు పొక్లేన్, బుల్డొజర్లతో కూల్చి వేయడంతో బీరప్పగుడి విధ్వంసానికి గురైందని భావించి సంబంధిత పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యాలయంలో విడివిడిగా ఫిర్యాదు చేశారు.

భూత్పూర్ శివారులో ఉన్న ఏళ్ల చరిత్ర గల్గిన బీరప్పగుడి

నాటి పోలీస్ సీఐ, తహసిల్దార్‌లు గుడి కురుమ, యాదవులకు సంబంధించిందని నిర్ధారిస్తూ గుడిని వేరే చోట అంటే కురుమలకు ఇష్టమైన ప్రాంతంలో నిర్మించుకునేందుకు తగిన కాంపన్‌జేషన్ ఇవ్వాలని ఓ అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. నష్టపరిహారం కింద సదరు స్థలాన్ని కొనుగోలు చేసిన రియల్టర్ చెల్లించే విధంగా ఇరువురి సమ్మతిని నిర్ధారిస్తూ అంగీకార పత్రాన్ని సిద్దం చేసినట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తోంది. ప్రభుత్వం మారడంతో సీన్ రివర్స్ అయినట్లు తెలుస్తోంది. ఒప్పందం కుదిరిందని భావించిన రియల్టర్లు ఏకంగా గుడి స్థలాన్ని కూడా వదలకుండా నాల్గెళ్ల క్రితం బీరప్పగుడిని నేలమట్టం చేశారు. ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కల్గిన ఓ సామాజిక వర్గానికి చెందిన బీరప్పగుడిని రియల్టర్లు కూల్చివేయడంతో ఆగ్రహించిన కురుమ, యాదవ, గొర్రెల కాపరుల సంఘాల సభ్యులు తమకు తమ దైవానికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బీరప్పగుడి మాదంటే మాదని పోతులమడుగు-గోపన్నపల్లిలతో పాటు అమిస్తాపూర్ గ్రామాలకు చెందిన కురుమ - మిగతా3లో..

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి..!

ధరణి దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించాలి
కళ్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ ఏర్పాటు చేయాలి
మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్
రెవెన్యూ అధికారులతో విడియో కాన్ఫరెన్స్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 21 ప్రభాతవార్త : కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హత ఉన్న దరఖాస్తులన్నింటికి సంబంధిత శాస నసభ్యుల సమ్మతి తీసుకుని చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తహసిల్దార్‌లను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తహసిల్దార్‌లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, అదేవిధంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా వచ్చిన జరిమానాలను తక్షణమే డిడిల రూపంలో చెల్లించాలని ఆదేశించారు. ప్రజావాణి కింద స్వీకరించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. వివిధ రకాల ధృవపత్రాల జారీకొచ్చిన దరఖాస్తులను సైతం తహసిల్దార్‌లు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద 60రోజులకు మించి పెండింగ్‌లో ఉన్నవాటిపై దృష్టి సారించి చెక్కుల పంపిణీకి చర్యలు చేపట్టాలని, ముందుగా శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి చెక్కులను సిద్ధం చేయాలన్నారు. ధరణి కింద జిఎల్ఎం, సక్సెషన్ తదితర దరఖాస్తులన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఆధార్ అప్డేషన్ విషయంలో ప్రజలు ఆధార్‌సెంటర్ల చుట్టు తిరుగుతున్నందున తహసిల్దార్లు వారి పరిధిలో డీలర్లతో సమావేశం నిర్వహించి దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని, తక్షణమే ఈకెవైసి చేయించుకోవాల్సిన అవసరం లేదన్న విషయాలను వారికి తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా తహసిల్దార్‌ల వద్ద ఉన్న అన్నిరకాల ఫారాలను ఈనెల 25నాటికి పరిష్కరించాలని, ముఖ్యంగా ఇప్పటివరకు ప్రక్రియ మొదలు పెట్టని ఫారాలపై ఎక్కువ దృష్టి కేంద్రీరించాలన్నారు. ఈనెల 23న ఈఆర్వోలు ఏఈఆర్‌ఓలకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున తప్పనిసరిగా అందరు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, సర్వే ల్యాండ్ రికార్డు ఏడి కిషన్‌రావ్, సెక్షన్ల సూపరింటెండెంట్‌లు తదితరులు హాజరయ్యారు.

విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

విసిలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం..

గురుస్వాములను సన్మానించిన మాజి మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్21, ప్రభాతవార్త: పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములు ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజకార్యక్రమం నిర్వహించారు. మాజివ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజిమంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పూజలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి భావాలతో పాటు ఐక్యత పెరుగుతుందని ప్రతి సంవత్సరం ఇక్కడ పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములను, నిర్వాహకులను అభినందించారు. ఈ పూజ కార్యక్రమంలో మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గురుస్వాములు చెన్నారెడ్డి, నరేందర్, సేనాపతి, ఆంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజి మంత్రి నిరంజన్ రెడ్డి

అడ్డగించిన నాయకుల అడ్రస్ ఎక్కడ.!

- అధికార పార్టీకి వత్తాసు పలికితే అంత సవ్యమేనా.!
- ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన బీఆర్ఎస్...
- అగౌరవ పడ్డ చోటే... గౌరవింపబడుతున్న జెడ్పీటీసీ

జెడ్పీటీసీ చాంబర్‌ను తొలగించిన దృశ్యం ఫైల్

జెడ్పీటీసీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైల్

వంగూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉంది. కానీ గత ప్రజా ప్రతినిధులు విలువలను కాపాడకపోగా ప్రజాస్వామ్యాన్ని అబాసుపాలు చేసే విధంగా వ్యవహరించడం శోచనీయంగా మారింది. వలస రాజకీయాలతో ఈ ప్రాంతంలో తిష్టవేసి ప్రజాస్వామ్య విలువలను మంటగలిపి మాకు అడ్డుచెప్పే వారే లేరంటూ ఎగిసిపడుతూ మా మాటే శాసనం.. మా మాట వినకుంటే మేము ఏదైనా చేస్తామనే ధీమాలో ప్రారంభమైన ఒక్క రోజుల్లోనే జెడ్పీటీసీ చాంబర్ రూపు రేఖలు మార్చేశారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను అగర్వపరిచే విధంగా వ్యవహరిస్తూ ఈ ప్రాంతానికి నేనే రాజు.. నేనే మంత్రి అన్న విధంగా వ్యవహరించి నేడు అబాసుపాలు కావడం ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరి సొంతం కాదని, ప్రజలు ఇచ్చే తీర్పుకు ఎవరు బాధ్యులు కారని జరిగిన ఎన్నికల్లో రుజువు చేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ చాంబర్‌ను కేటాయించి ప్రారంభించారు. మరుసటి రోజు అనాటి అధికార పార్టీ నాయకులు, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన జెడ్పీటీసీకి కనీస మార్యద ఇవ్వకుండా చాంబర్‌లో ఉన్న కూర్చీలు, టేబుల్స్, పేరు కలిగి ఉన్న సూచిక బోర్డును తొలగించి అధికార పార్టీ కార్యాలయంగా కబ్జా చేసినట్లుగా వ్యవహరించారు. మా పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే కార్యాలయంలో తమకు సీటు కేటాయిస్తామన్న అధికార దాహంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్యాలయంలో ఉండటానికి వీలు లేదంటూ వ్యవహరించిన తీరు అనాటిది. గతంలో జెడ్పీటీసీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావడంతో ఆ ప్రజా ప్రతినిధికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక చాంబర్‌ను కేటాయించడమైనది. కానీ ఈ స్థానిక సంస్థల జెడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో జీర్ణించుకోలేని అనాటి అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీకి కూర్చీ లేకుండా చేసి పైశాచిక ఆనందాన్ని పొందారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమ జెడ్పీటీసీకి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక చాంబర్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో అనాడు జెడ్పీటీసీ చాంబర్‌ను తొలగించిన అధికారులే నేడు ముందుండి జెడ్పీటీసీ చాంబర్‌ను ఏర్పాటు చేస్తున్న వైనం చోటు చేసుకుంది. నేడు అధికారం మారడంతో జెడ్పీటీసీ చాంబర్‌ను పున: ప్రారంభిస్తున్నారు

వికలాంగుల క్రీడ పోటీలు ప్రారంభించిన అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్,డిసెంబర్ 21,ప్రభాత వార్త: వనపర్తి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వికలాంగుల క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ డి ఆర్ డి ఎ అధికారి రామేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పి ఇ టి లు శ్రీనివాస్ రెడ్డి శంకర్ జిల్లా చంద్రశేఖర్ వెంకటేష్ సాకల్ పల్లి గ్రామానికి చెందిన నర సింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు ధర్నా

వనపర్తి టౌన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ పేరుపేరునా నమస్కారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల ఎంపీ లను అకారణంగా పార్లమెంట్ నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరాసిస్తూ ఇండి యా కూటమి పార్టీల సూచన మేరకు 22వ తేదీన అనగా శుక్రవారం నాడు దేశవ్యాప్త భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలి అందులో భాగంగా ఏఐసీసీ మరియు టిపిసిసి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రాలలో అన్ని మండల మరియు పట్టణ కేంద్రాలలో ఇండియా కూటమి పార్టీలను కలుపుకొని భారీ నిరసన కార్యక్రమాలు చేయాలి.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాల ని విజ్ఞప్తి వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలిపారు.

మిరప రైతులకు అవగాహన

అమరచింతలో మిరప రైతులకు అవగాహన కల్పిస్తున్న యాదవ్ సీడ్స్ ప్రతినిధులు

అమరచింత,డిసెంబర్ 21,ప్రభాతవార్త: మిరప పంట సాగు చేస్తున్న రైతులు అగ్రి సీడ్స్ ఎస్‌డబ్ల్యూ450 వాడడం వల్ల మిరప రైతులు అధిక లాభాలు పొందుతారని కంపెనీ ప్రతినిధులు,పులుగు సురేష్,వీరేష్ రైతు లను కోరారు.గురువారం అమరచింత పట్టణానికి చెందిన బోయ వెంకటే ష్ మిరప పంట చేసిన వ్యవసాయ పొలంలో ఈ క్షేత్ర ప్రదర్శన ఏర్పా టు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,యూఎస్ అగ్రి సీడ్స్ కంపెనీ విత్తనాలు వాడడం వల్ల మిరప పంటకు మేలు పురుగు ఉన్న మిరప పంటకు ఎలాంటి నష్టం వాటిల్లదని వారు రైతులకు భరోసా కల్పించా రు.ప్రతి మిరప రైతు యుఎస్ విత్తనాలు వాడి మొదటి కోతలోనే 15 క్వింటాల్ వరకు మిరప రైతులు పంటలు పండించారని అలాటే ప్రతి మిరప చెట్టుకు 500 వరకు కాపు ఉంటుందని రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాలు వాడకుండా రైతులు లాభాలు పొందే అగ్రి సీడ్స్ వాడా లని వారు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో పత్తి రైతులు,తోకలి సత్యనారాయణ,తిరుమలేష్,వడ్డేవాటిఅంజి,విష్ణు, గోవర్ధన్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ భర్త మృతి

వనపర్తి టౌన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రమీల భర్త గొర్ల ధానెల్లు బౌతి క కాయానికి నివా ళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ ప్రత్యూష అక్క, బిఆర్ఎస్ యూత్ మరియు సోషల్ మీడియా నాయకులునారాయణ దాస్‌కిట్టు,గిరి,సునీల్‌వాల్మీకి, ప్రశాంత్, మోహన్ యాదవ్, నవీన్, క్రాంతి, జోహెబ్,ప్రశాంత్ వారి ఇంటికి చేరు కుని..యూత్ సభ్యుడు గొర్ల ప్రేమ్‌కి మరియు వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు అలాగే,ఘన నివాళులు అర్పించారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ అధికారులు

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో గురువారం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్,షీటీమ్స్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన సదస్సును ఏహెచ్‌టియు ఎస్ఐ అంజద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలో విద్యపై దృష్టి సారించాలని, మొబైల్ వాడకం, వాహనా లను వాడుతున్నారన్నారు వంటి వాటితో పాటు పలు అంశాలపై విద్యా ర్థులకు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎస్ కో ఆర్డినేటర్ సౌజన్య, షీటీమ్స్ ఎస్ఐ ఇందిర, సైబర్ క్రైమ్ ఎస్ఐ అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్ కోవిడ్ ఐసోలేయేషన్ సెంటర్ ఏర్పాటు

వనపర్తి టౌన్,డిసెంబర్ 21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో కొత్తగా కోడివ్ వార్డ్ సెంటర్ లో 62 బెడ్స్ అందుబాటులో ఉన్నాయి.అందులో 12 ఐసీయూ బెడ్స్ 50 సింగిల్ లైన్‌ఆక్సిజన్ పైపులైన్ విత్‌సపోర్ట్ పీఎం కేర్,పి.ఎస్.ఆ.500 లీటర్ల కెపాసిటీ ఆక్సిజన్ ప్లాంట్ ఏరూపట్టు చేయటం జరిగింది.ఆక్సిజన్ సిలిం డర్లు అందుబాటులో ఉన్నాయ్ ఆర్టు పిసిర్ రాపిడ్ కిట్స్ 22 వెంటిలేటర్ అందుబాటులో ఉన్నాయ్ 142 డిటైప్ సిలిండర్స్ అందుబాటులో ఉన్నాయి అని సూపరుర్డెంట్ అధికారి తెలిపారు.

పాఠశాలల సందర్శించిన ఎఫ్ఎల్ఎన్ టీం

పాన్‌గల్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని బండపల్లి కేతే పల్లి తెల్లర్లళ్ళపల్లి తండా జమ్మాపూర్ పాఠశాలలను గురువారం లక్ష్మణ నాయక్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ బృందం సందర్శించారు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తరగతిల వారీగా విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులతో పాటు అన్ని వర్క్ షీట్లను పరిశీలించారు.అదేవిధంగా రాయించి చదివించి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.ఈ కార్య క్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీరాములు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ ఆర్పి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎఫ్ఎల్ఎన్ బృందం

పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలి

బిజినేపల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త: సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూలమైన జీవాధారిత వ్యవసాయంగా వర్ణించ వచ్చని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ డా. జివి సుబ్బారెడ్డి అన్నారు. పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గురువారం రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. జివి సుబ్బారెడ్డి మాట్లా డుతూ సేంద్రీయ వ్యవసాయం జీవుల వైవిధ్యాన్ని, జీవుల వివిధ దశలను నేలలో గల సూక్ష్మజీవుల పనితనాన్ని వృద్ధి పరుస్తాయని అన్నారు. రైతులు నానో డీఏపీ ఉపయోగాలను తెలుసుకుని వివిధ పంటల్లో ఇలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశో ధన సంచాలకులు డా.పి. రఘురాంరెడ్డి రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ పంట అవశేషాల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. వ్యవసాయ పరిశోధ కేంద్రం ఏడిఆర్ డా. ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయం చేయుటకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ హానికర రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవ సాయం అనగా సహజసిద్ధ కర్బనం కలిగియున్న మొక్కల,జంతు, నీటి వ్యర్థాలు ఇతర జీవనపదార్థాలతో పాటు జీవన ఎరువులను ఉపయోగించు కుని వ్యవసాయం చేయాలన్నారు. నేలలోని పోషకాలను పంటలకు సమ గ్రంగా అందే విధంగా సుస్థిర వ్యవసాయ దిగుబడులను సాధిస్తూ నేల, నీరు,వాతావరణం, కాలుష్యం కాకుండా కాపాడుతూ నేల సజీవంగా ఉండే విధంగా పంటలను పండించడం నేర్చుకోవాలన్నారు. పిజెటిఎస్ఎంయు స్టూడెంట్ అఫైర్స్ డా.జె. సత్యనారాయణ మాట్లాడుతూ గత 20 సంవ

సమావేశంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు అధికారులు

త్సరాల్లో రైతుల్లో వచ్చిన మార్పు చైతన్యంపై కొనియాడారు. పాలెం వ్యవ సాయ కళాశాల డీన్ డా.బి. పుష్పావతి మాట్లాడుతూ రైతులు వ్యవసా యాన్ని వ్యాపార ధోరణితో ఆలోచించి అధిక లాభాలను ఆర్జించే విధంగా సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రశేఖర్ మాట్లా డుతూ రైతులు వ్యవసాయాన్ని వ్యాపార ధోరణితో ఆలోచించి అధిక లాభా లను ఆర్జించే విధంగా సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ యూనివర్సిటీ విడుదల చేసిన నూతన వంగడాలను సాంకేతిక పద్ధతులతో సాగుచేసి అధిక దిగుబ డులను పొందాలని సూచించారు. కెవికె కో ఆర్డినేటర్ డా. టి. ప్రభాక ర్‌రెడ్డి పంటల అవశేషాలు యాజమాన్య పద్ధతులపై తెలియపరిచారు. డా. ఎన్. లింగయ్య ఈ ప్రాంతానికి అనువైన సొడును తట్టుకునే యాసంగిలో అనువైన వరి వంగడాలను గుర్తించి కాల పరిమితి కనుగుణంగా సాగు విధానాలను తెలుసుకుని అధిక దిగుబడులు పొందాలని సూచించారు. డా.కె. శ్రీధర్ రైతులకు వివిధ పంటల్లో కలుపు మొక్కల యాజమాన్యంపై వివరించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన డా. జివి సుబ్బారెడ్డికి పాలిటెక్నిక్ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయం తరపున సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సదస్సులో నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త డా. ఎస్ వాణిశ్రీ చిరు ధాన్యాల శాస్త్రవేత్త డా.శశిభూషణ్ ఏరువాక కేంద్ర సమన్వయకర్త డా. భరత్‌భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

నూతన ఓటర్ల నమోదుకు సహకరించండి

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతా రామారావు సూచించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సాయంత్రం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రకారం జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే యువతను ఓటరు జాబితాలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా రాబోయే ఎన్నికలకు అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఒక చోట నుంచి మరో చోటుకు మార్చడం, లేదా పేర్లు మార్చడం, అవ సరం లేని చోట తొలగించడం వంటివి ఏమైనా ఉంటే ప్రతిపాదనలు ఉంటే పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌కు ఇది సువర్ణావకాశమని, దీనిని సద్వినియోగం చేసుకొని ప్రతిపాదనలు ఇవ్వా ల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న 3వేలకు పైగా ధరఖాస్తులను ఈఆర్ఓ, ఏఈఆర్ఓల ద్వారా ధర ఖాస్తుల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఎలకా ట్రర్స్,షిఫ్టెడ్ ఎలక్టార్స్,లాజికల్ పొరపాట్లు, డెమోక్రాఫకల్ సిమిలర్ ఎంట్రీ లపై ప్రత్యేక దృష్టి సారించామని, అదే విధంగా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి నోటీసులు జారీ చేసి తొలగింపులు చేపట్టాలని ఈఆర్ఓ, ఏఈఆర్ ఓలకు సూచనలు చేశారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో భా.రా.స నుంచి వెంకటయ్య, కాంగ్రెస్ నుంచి డేవిడ్‌రాజ్, బీజేపీ నుంచి శ్రీనివాసులు, వైసీపీ నుంచి హుస్సేన్, టీడీపీ నుంచి బాలకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డీటీ రఘు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి

● జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

వనపర్తి టౌన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: జిల్లా వ్యవసాయ కార్మిక సం ఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశము ఈ రోజు సిఐటియుఆఫీసు యం దు ఎస్.అజయ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లా డడం జరిగింది.తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఎన్నికల ముందు తెచ్చిన 6 గ్యారెంటీలతో పాటుగా పేదలు సాగు చేసుకుంటు న్నా ప్రభుత్వ భూములకు మరియు పోడు భూములకు వెనుకబడిన తర గతులకు చెందిన వారికి మరయు దళిత పేదలకు నాటి ప్రభుత్వం పటా ట్టలివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. గత పది సంవత్సరాల లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలు చేసినా నాటి ప్రభుత్వము రేషన్ కార్డులు గాని,ఇండ్లు కానీ ఇంటి స్థలాలు గాని ఇవ్వలేదు. ప్రజా ప్రభు త్వం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ముందుగా పేద ప్రజలం దరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వాలి,ఉన్న రేషన్ కార్డులో పేర్లు మార్పులు, చేర్పులు ఇండ్ల స్థలాలు సొంతంగా కొనలేని స్థితిలో ఉన్నందున మున్సి పల్ పట్టణాలలో గ్రామాలలో ప్రతి ఒక్కరికి 250 గజాల స్థలాన్ని పిచ్చి

మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

పట్టాలి వారిని ప్రభుత్వానికి కోరుతున్నాము.57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికునికి వృద్ధాప్య పింఛన్ కింద ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారంగానాలువేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాము. ఇప్పటికే కొత్తగా ఇండ్లు నిర్మాణం చేసుకున్న పేదలకి మరియు కొత్తగా నిర్మాణం చేసుకునే ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయల గృహ నిర్మాణం కింద ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో వ్యవ సాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు యు.రాజు మరియు ముంత వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి చెక్కు అందజేత

బాధితునికి చెక్కు అందజేస్తున్న సుబ్బయ్య యాదవ్

పాన్‌గల్,డిసెంబర్21,ప్రభాతవార్త: మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామా నికి చెందిన వంగూరి కురుమయ్యకు మంజూరైన రూ.40 వేలు చెక్కును గురువారం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్ కో ఆప్షన్ సభ్యుడు హలీం లు బాధితునికి అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బాధితునికి చెందిన గేదె గత ఏడాది విద్యుత్ ట్రాన్సా ఫారం దగ్గర విద్యుత్ ఖాతానికి గురై మృతి చెందింది ఈ విషయాన్ని బాధి తులు ప్రజాప్రతినిల దృష్టికి తీసుకెళ్లగి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.దీంతో విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.40 వేలనష్టపరిహారం చెక్కును బాధితునికి అందజేశారు.చెక్కు మం జూరు చేసిన విద్యుత్ అధికారులకు ప్రజాప్రతినిధులకు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు తిరుపతి యాదవ్ కొండలయ్య కృష్ణయ్య రవి రాముడు గంగయ్య శివ కృష్ణయ్య రఘు రాములు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం నాయకులు సింగరాజు మద్దిలేటి

ఉండవెల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త : ఉండవెల్లి మండలం ప్రాగటూరు గ్రామానికి చెందిన దొమ్మరి రోశమ్మ భర్త కీ.శే॥ దొమ్మరి సుబ్బన్న భార్యకు ప్రభుత్వం నుంచి వృద్ధాప్య పెన్షన్ వచ్చినప్పటికి కావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్థానిక సర్పంచ్ పెన్షన్ వచ్చి నెలలు గడుస్తున్నా పెన్షన్ వచ్చినట్లు లబ్దిదారులకు చెప్పకుండా నెలల పాటుగా కావాలని దాచి ఉంచారని దొమ్మరి రోశమ్మకు చెందిన పెన్షన్ డబ్బులు కాజేసే ఉద్దేశంతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ అవకతవకలు చేశారని వారిపై కఠిన చ్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి, స్థానిక సిపిఎం నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, కె. మధు, స్థానిక ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీసీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

రోడ్లు,డ్రైనేజీ కాల్వలను పరిశీలిస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

భూత్పూర్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి రోడ్లు,డ్రైనేజీలకు నోచుకోని మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డు బీసీ కాలనీలో రోడ్లు,డ్రైనేజీలకు నోచని రోడ్లు,డ్రైనేజీలను వార్డు కౌన్సి లర్ తనయుడు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ గురు వారం సంబంధిత మున్సిపల్,మండల అధికారులతో కలిసి విస్తృ తంగా పర్యటించి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీ కాలనీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మాణాలకు నోచక ఏరిపారేసినట్లుగా ఉన్నాయని లిక్కి నవీన్ గౌడ్ విమర్శించారు.బీసీ కాలనీలోని రోడ్లు,డ్రైనేజీల నిర్మాణ పనులను ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తెచ్చి సరిష్కరించేందుకు కృషి చేస్తానని నవీన్‌గౌడ్ హామీ ఇచ్చారు.నవీన్‌గౌడ్ వెంట సాయిరాం యాదవ్,అఫ్రోస్,పులగుర్ల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మామిళ్లపల్లిలో నర్సరీ పరిశీలన

ఉప్పునుంతల,డిసెంబరు21 ప్రభాతవార్త: మండలంలోని మామిళ్ళ పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న నర్సరీని గురువారం ఎంపిడిఓ లక్ష్మణరావు పరిశీలించారు. మట్టి నింపిన కవర్లలో నీటిని పూర్తి స్థాయిలో పట్టాలని కూలీలకు సూచించారు. ఎదుగుదలకు వస్తున్న మొక్కల పట్ల జాగ్రత్త పాటించకూడదని, ఒక మొక్క దెబ్బతినకుండా పర్యవేక్షణ ఉండాలని నర్సరీలో పని చేస్తున్న వారికి పలు సూచనలు అందించారు.ఎంపిడిఓతో పాటుపంచాయతీకార్యదర్శి పవన్ ఉన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న దృశ్యం

వనపర్తి - కొల్లాపూర్ రహదారిపై ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి

పాన్‌గల్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: వనపర్తి నుండి కొల్లాపూర్ వరకు నిర్మిం చిన డబుల్ రోడ్డు పై మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో విలే కరుల సమావేశంలో మాట్లాడారు సుమారు పది కిలోమీటర్లు ఉంటుం దని,ఈ ఏడాదిలో సగటున కిలోమీటర్ కు ఒటరు ప్రమాదంలో ఒకరు, అంజనగిరి లో ముగ్గురు,సైకిల్ మోటార్ల ప్రమాదంలో మరణించారని తెలి పారు.ఇటుకల ఫ్యాక్టరీ వద్ద ఒకరు,అన్నారం వద్ద దావాజీ పల్లి కే చెందిన ఇద్దరు,దాబా వద్ద ఒకరు,అన్నారం గ్రామానిరి చెందిన ఒకరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని అన్నారు.అనేక ప్రమాదకర మలుపులు ఉన్న ఎక్కడ ప్రమాద సూచి బోర్డులు ముందు జాగ్రత్త హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవటం ఆర్అండ్‌బి అధికారుల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ప్రమాదాలు జరుగుతున్న నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రమాద కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాద మరణాలపై విచారణ జరపాలని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు జరిగిన ప్రమాద మరణాలపై విచారణ జరపాలని భవి ష్యత్తులో ప్రమాదాలుజరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాలకులు స్పందించకుంటే సిపిఐ ఆధ్వర్యంలోధర్నా చేపడ తామని హెచ్చరించారు సమావేశంలో సిపిఐ.నాయకులు డంగు కుర్మయ్య మాల కుర్మయ్య.చిన్న కురుమయ్య,చెన్నమ్మ,కురుమమ్మ ఉన్నారు.

చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

దేవరకద్ర,డిసెంబరు21 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామిని దేవస్థానం హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు.గత 3 నెలల హుండీని లెక్కించారు. ఈ సంధర్భంగా దేవస్థానానికి హుండీ పరంగా రూ.2లక్షల 19వేల ఆదా యం వచ్చింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి, భీమాచారి, రాఘవేంద్రాచారి,హనుమేశచారి,పరిమళాచారి,మేనేజర్ ప్రసాద్, గ్రామస్థులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు21 ప్రభాతవార్త: అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లాలో దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించారు. క్యారంబోర్డు, చెస్, రన్నింగ్, షాట్‌పుట్, జావలిన్ త్రో తదితర ఆటలు నిర్వహించారు. గెలిచిన అభ్యర్థులకు నేడు శుక్రవారం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సింగారం గేట్ నారాయణపేటలో బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్‌రావు, జిల్లా యువజన, క్రీడా అధికారి వెంకటేష్, సిడి పిఓ శ్రీలత, ఎఫ్ఆర్ఓ సాయి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో లా కాలేజీ మంజూరు

వనపర్తి టౌన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: వనపర్తి పట్టణానికి ఎస్డిఎమ్ లా కాలేజ్ రావడం చాలా గర్వకారణంగా ఉంది 2023 నుండి 2024 సంవత్స రానికి అడ్మిషన్లు గాను పూర్తిగా అన్ని సీట్లు అలాట్మెంట్లు 3 సంవత్సరాలు 96 మరియు 5 సంవత్సరాలు 48 అలాట్మెంట్ జరగడం చాలా సంతో షంగా ఉంది దీనికి కారణం అయినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ బీఓ ఎస్ సభ్యులకు,పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ రిజిస్టర్,కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ విభాగాలకు మరియు అలాగే తెలంగాణ హయిర్ ఎడ్యుకేషన్ చైర్మన్ మిగిలిన ఇతర సభ్యులకు లాసెట్ కన్వీనర్ కి చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.విద్యార్థులకు లా కాలేజీని మరి వనపర్తి పట్టణానికి తెచ్చిన అందుకు కృషి చేసినటువంటి మేనేజ్మెంట్ శ్రీమతి శ్రీవాణి దేవుల కి గాని అలాగే రావడానికి పర్మిషన్ ఇచ్చినటువంటి అధికారులకు ధన్యవాదాలు తెలియజేయడమైనది ప్రిన్సిపల్ మరియు టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కృతజ్ఞతలు తెలిపారు.

దేవరకద్రలో బిజేపి నిరసన

దేవరకద్ర,డిసెంబరు 21 ప్రభాతవార్త: దేవరకద్రలో గురువారం బిజేపి నిర సన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ నెల 19న రాజ్యసభ చైర్మెన్ జగదీష్ దన్కర్‌ను అవమానపరుస్తూ టీఎంసీ యం

సెలిటవర్ నిర్మాణానికి భూసేకరణ పనులు చేపట్టాలి

లింగాల,డిసెంబరు21 ప్రభాతవార్త: లింగాల మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ శివారులో ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి టవర్ నిర్మాణానికి గతంలో అనుమతులు ఇచ్చిన సంబంధిత రెవెన్యూ అధికారులు భూసేకరణ పనులు చేపట్టడంలో కాలయాపన చేస్తున్నారని టవర్ నిర్మాణం కాక పోవడంతో ఫోన్ సౌకర్యం లేక చెంచు గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్పంచ్ అక్కమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 360లో రెండు గుంటల భూమి ఇవ్వమని 19 డిసెంబర్ 2022 నాడు గ్రామ పంచాయతీ నుండి తీర్మాణం చేసి పంపగా భూమిపై ఫారెస్టు అధికారులు అభ్యంతరం తెలపడంతో గత్యంతరం లేక మరో ప్రభుత్వ భూమి అయినటువంటి సర్వే నం.915ను 11 ఆగస్టు 2023న గ్రామ పంచాయతీ తీర్మాణం చేసి పంపగా సర్వేయర్,ఆర్ఐ మోఖపైవెళ్ళి పరిశీలించి రిపోర్టు ఇచ్చినప్పటికి భూనిర్ధారణలో తహసిల్దార్ కాలయాపన చేస్తుండడంతో టవర్ పనులు నిలిచిపోయాయని వాపోయారు.ఇప్పటికైనా అధికారులుస్పందించి గిరిజనుల ఇబ్బందుల తొలగిస్తూ టవర్ నిర్మాణ పనులు చేపట్టి తగు న్యాయం చేయాలని కోరారు.

నేడు క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గానిగింగ్ కమిటీ ఎన్నిక

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహించే క్రిస్మస్ వేడుకలు, దుస్తుల పంపిణి , విందు కార్యక్రాలు నిర్వహణపై చర్చించుటకు క్రిస్మస్ సెటబ్రేషన్ ఆర్గానిగింగ్ కమిటిని ఎన్నుకుంటున్నట్లు జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.నియోజకవర్గంలోని ఆయా మండలాల, గ్రామాల్లో క్రిస్టియన్ మత పెద్దలు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటన ద్వారా కోరారు.

క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో ఎమ్మెల్యే

సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 21 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలోని బిలీవర్స్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్సన్, రాజు, ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జీజస్ బోధనలు అన్ని అందరికి ఆదర్శ ప్రాయమని అన్నారు. కార్యక్రమంలో నేతలు ఎ.రవికుమార్, ఆడెం శ్రీనివాస్, అడ్వకేట్ దత్తాత్రేయ, వాకిటి హనుమంతు, స్థానికులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక చేయూత

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్21, ప్రభాతవార్త: రాజాపూర్ మండలం నాన్‌చెరువు తండాకు చెందిన జటావత్ తిరుపతినాయక్ కూతురు కూతురు మమత వివాహానికి బీఆర్ఎస్ యువనేత ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు గురువారం పెండ్లికూతురు ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. ఈ సందర్భంగా మమత కుటుంబ సభ్యులు అభిన్యురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,ఎంపీటీసీ వెంకట్‌నాయక్,మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్,జగన్ నాయక్, సక్రియనాయక్,కిషన్‌నాయక్ తండావాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్21, ప్రభాతవార్త : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో గుజ్జుల సంజయ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మీనాజుద్దీన్,అనుప కృష్ణయ్య,ఖాజా అలీమొద్దీన్, కురుమూర్తి, శివ,అప్పన్,నర్సింహ,బాదాం బజ్జు,రమేశ్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించండి

బుర్రా వెంకటేశంకు బొకే అందజేస్తున్న వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 21, ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయ అభివృద్ధికి అన్ని రకాల సహకరించాలని వీయూ వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్‌రాథోడ్ కోరారు. గురువారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆయన కలిశారు. బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి విద్యాశాఖ కార్యదర్శి కావడం సంతోషంగా ఉందని చెప్పారు. పాలమూరు యూనివర్సిటీని అన్ని రంగాల్లో ముందుంచేలా కృషి చేస్తున్నామని, అందుకు వారి సహకారం కూడా అందించాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని 5వ వార్డులో మాజి కౌన్సిలర్ గోర్ల ప్రమీల భర్త గోర్ల దానెలు బుధవారం రాత్రి అకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతుని నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, పట్టణ పార్టి ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గ్రామాలకు శ్రీరాముల వారి అక్షింతల పంపిణీ

శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి అక్షింతల బిందెలకు పూజలు

చిన్నచింతకుంట,డిసెంబరు 21 ప్రభాతవార్త: అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు ఈనెల 17న మండల కేంద్రానికి రావడంతో ప్రజలు మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలుకుతూ స్థానిక శ్రీ ఆంజనే యస్వామి దేవాలయంలో శ్రీరాముల వారి అక్షింతలను చేర్చారు. అక్కడ ప్రతి రోజు శ్రీరాముల వారి అక్షింతలకు పూజలు నిర్వహించారు. గురు వారం శ్రీరాముల వారి అక్షింతలను ఆయా గ్రామాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శ్రద్ధ భక్తితో నిర్వహించారు. శ్రీరాముల వారి అక్షింతలను ప్రత్యేకంగా స్టీల్ బిందెలో భద్రపరిచి ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు. స్వామివారి అక్షింతలను పవిత్రంగా భావించి 2024 జనవరి 22న అయోధ్య రామమందిరంలో శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ట నిర్వహించిన అనంతరం నియమ నిష్టలతో ఆయా గ్రామాల్లోని హిందూ బంధువులకు శ్రీరాముల వారి అక్షింతలను పంపిణీ చేస్తారు. ఈ అక్షింతలను తమ ఇంట్లోఉంచుకొని భక్తి శ్రద్ధలతో పూజించాలని విశ్వ హిందూ పరిషత్ నేతలు తెలిపారు.అంతకు ముందు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నేతలు పాల్గొన్నారు.

ఆయా గ్రామాలకు శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బడి మానేస్తే భవిష్యత్ ఉండదు

● ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు

వీపనగండ్ల,డిసెంబర్21,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని బొల్లారం గ్రామంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల మధ్యలోనే చదువు మానేసిన విద్యార్థుల యొక్క వివరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మరియు సిఆర్పి నాగరాజు ఆధ్వర్యంలో వివరాలు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి మానిపించిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.భారత్ రాజ్యాంగం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంద విద్య హక్కులో భాగంగా పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించాలని సలహా ఇచ్చారు.అదేవిధంగా పిల్లలను బడి మాన్పించి పనులకు పంపించ కూడదని ఇది చట్టరీత్యా నేరం కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా బడికి పంపించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్పి

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎర్రవల్లి సరస్వతి పాఠశాల విద్యార్థి

● అభినందనలు తెలిపిన కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్యార్థి చంద్రశేఖర్‌రెడ్డి

ఇటిక్యాల,డిసెంబరు21 ప్రభాతవార్త: 67వ ఎస్‌జిఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలలో మండల పరిధిలోని ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్లలో భాగంగా పాఠశాల క్రీడా సమైక్య ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ జట్లను ఎంపిక సందర్భంగా 10వ తరగతి విద్యార్థి చంద్రశేఖర్‌రెడ్డి తన అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ నందిని విద్యార్థినిని అభినందించారు. ఈ నెల 28,29,30 తేదీలలో హైదరాబాద్ హయత్‌నగర్‌లో జరిగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టీంలో పాల్గొనబోతున్నాడని పాఠశాల యాజమాన్యం వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకుని క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ అలవర్చుకుంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని ఎంపికకు కృషి చేసిన పిఈటి కిరణ్‌కుమార్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 21 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కతలప్ప మాట్లాడుతూ విద్యార్థులు ఇంటినుండి స్కూల్‌కి వచ్చే సమయంలో అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఎవరిపైన అయినా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే స్కూల్లో, బస్టాప్‌లో,నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసిట్లయితే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, వేధింపులకు గురి చేసిన తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటికాలంలో సెల్‌ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఉద్యోగం సాధించాలని గోల్ పెట్టుకుని చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి క్రీడలపై దృష్టి సారించాలని ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం కనబరచాలని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉత్సాహం ఉల్లాసం మెరుగైన ఆరోగ్యం కలిగి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ కళాబృందం సభ్యులు సురెందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సమావేశానికి హాజరైన విద్యార్థులు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం

రాజకీయ రగడలో బీరప్పగుడి..!!

మొదటి పేజీ తరువాయి భాగం..

యాదవులు, గొర్రెలకాపరుల సంఘాల సభ్యులు కయ్యానికి కాలుదువ్వుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సద్దుమణిగిన బీరప్పగుడి వివాదం గుడిని కూల్చివేసిన కారణంగా చెలరేగిన వివాదం ఇటీవల అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మళ్లీ మొదటికొచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. ఏదేమైనా ఏళ్ల చరిత్ర ఉన్న బీరప్పగుడిని రియల్టర్లు కూల్చివేయడం అన్యాయం,అక్రమమంతో పాటు దైర్జన్య విధ్వంసకాండగా పలువురు పెదవి విరుస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ వివాదం ముదరక ముందే పరిష్కారం చూపాలని పలువురు కురుమ,యాదవ,గొర్రెల కాపరుల సంఘాలు కోరుతున్నాయి.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మొదటి బహుమతి సాధించిన పుల్గర్ చర్ల యువకుడు బిజ్జ శివ శంకర్

వీపనగండ్ల,డిసెంబర్ 21,ప్రభాతవార్త : వీపనగండ్ల మండల పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన బిజ్జ కురుమయ్య భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు బిజ్జ శివశంకర్ 600 మీటర్స్ పరుగు పందెం లో మొదటి బహుమతి,60 మీటర్స్ పరుగు పందెం లో రెండవ బహుమతి మరియు లాంగ్ జంప్ లో రెండవ బహుమతి గెలుపొంది జాతీయ టీం కు సెలెక్ట్ అయి తర్వరలో గుజరాత్ లో జరిగే క్రీడా మహా సంగ్రామంలో పాల్గొని మరిన్ని బహుమతులు గెలుపొంది పుల్గర్ చర్ల గ్రామానికి జాతీయస్థాయిలో కీర్తి ప్రతీష్ఠ తీసుకురావాలని ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆకాంక్షించారు.

ఐక్యతతో కల్వకుర్తి అభివృద్ధికి కృషి చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే క్రిస్టియన్ కుటుంబాలకు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి కల్వకుర్తి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కల్వకుర్తి అభివృద్ధే ప్రధాన ఏజెండాగా పనిచేస్తానని, దానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఐక్యతగా కలిసి పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ సోదరులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మందా జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పీఎసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, ఎంపీపీ సామ మనోహర్, కల్వకుర్తి వైస్ ఎంపీపీ గోవర్ధన్, కౌన్సిలర్లు ఏజాస్, బాలునాయక్, గోరటి శ్రీనివాసులు,హన్మనాయక్, కాంగ్రెస్ నాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, పుస్తకాల రాహుల్, క్రిస్టియన్ సంఘం నాయకులు రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత

విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని గీతాంజలి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న రేవతి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చరణ్‌కు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్, నాగర్‌కర్నూల్ అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, గీతాంజలి, ప్రిన్సిపాల్ పీ.శరత్, క్లాస్మెట్ క్లబ్ ప్రతినిధులు సంబు,శ్రీను, వంశీ, వందన, కమల్, గోపాల్‌రెడ్డి, దాతలు ఐ.శ్రీకాంత్, సునీంద్రకుమార్, పి.రాజేష్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ

ఉత్తమ విధులు నిర్వర్తించిన పోలీస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎన్నికల సెల్‌లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించినందుకు జిల్లా మొత్తంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన 105 మందిని గురువారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రశంసించారు. ఎస్పీ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 105 పోలీస్ సిబ్బందికి ఎస్పీ రివార్డుతో పాటు ప్రశంస పత్రాలు ఇచ్చి ఎస్పీ అభినందించారు. రాబోవు ఎంపీ, పంచాయతీ ఎన్నికల్లో కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి మరెన్నో రివార్డులు, ప్రశంస పత్రాలు తీసుకోవాలన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థి ఎంపిక

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థిని అక్షరశ్రీ

కల్వకుర్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని విస్డమ్ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని అక్షర శ్రీ పుట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైంది. అక్షర శ్రీ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం గురువారం హర్షం వ్యక్తం చేసి అభినందించారు.బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి పుట్ బాల్ క్రీడల్లో అక్షరశ్రీ పాల్గొనడం జరుగుతుందన్నారు. విద్యార్థిని అక్షర శ్రీక్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు అకాంక్షించారు.

ప్రధాని మోడీని కలిసిన బిజినేపల్లి వాసి

ప్రధాని మోడీని కలిసిన సురేష్ కుటుంబ సభ్యులు

బిజినేపల్లి,డిసెంబరు 21 ప్రభాతవార్త : ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనంలో ఎన్ఆర్ఐ బిజినేపల్లి వాసి సురేష్ కుటుంబ సభ్యులతోపాటు ప్రధాని మోదీని గురువారం కలిసినట్లు తెలిపారు. సురేష్‌ను చూడగానే ప్రధాని మోదీ సురేష్ క్యాచల్ రహాహై అంటూ ఆప్యాయతగా పలకరించినట్లు వివరించారు. ఓవర్సీస్ ఫ్రెండ్ ఆఫ్ బిజెపి యుకె టీం యొక్క కృషి అంకిత భావంపై ప్రధాని అభినందించినట్లు చెప్పారు. సామాన్య కార్యకర్తలను ప్రత్యేకించి బిజీ షెడ్యూల్లో ప్రధాని మోదీ కలవడం కార్యకర్తల సహకారానికి ఎలా విలువ ఇస్తున్నారో చెప్పకనే చెప్పవచ్చని అన్నారు.తన కూతురు చేతితో గీసినప్రధాని చిత్రాన్ని అందించి ఆశీస్సులుతీసుకోవడంజీవితంలో ఎప్పటికి గుర్తుండిపోతాయని వివరించారు.

వైన్ షాన్ మార్చాలంటూ కమిషనర్‌కు ఫిర్యాదు?

ఉప్పునుంతల హైస్కూల్ సమీపంలో ఉన్న ఎంఎన్‌జి వైన్‌షాపు

ఉప్పునుంతల, డిసెంబరు21 ప్రభాతవార్త: ఉప్పునుంతలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో పాఠ శాల విద్యార్థులకు ఆటంకం కలుగుతుందని గ్రామస్తులు కొందరు హైస్కూల్ ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారి, కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌కు ఇటీవల ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఎక్సైజ్ శాఖ అధికారులు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో గురువారం నాంపల్లిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పాఠశాల సమీపం నుంచి వైన్ షాపును తరలించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈమేరకు ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న వైన్ షాపును ఎక్కడికి మార్చిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆ పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఇమ్యునైజేషన్‌పై అవగాహన

బిజినేపల్లి,డిసెంబరు21 ప్రభాతవార్త: వడ్డెమాన్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా పాలెం కృషి విజ్ఞాన కేంద్రం వారు గురువారం ఇమ్యునైజేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఈ జ్యోత్స్న మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు పుట్టిన చిన్నారులకు టీకాలు సకాలంలో ఇప్పిచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా ఇంఛార్జ్ మైనార్టి సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 21,ప్రభాతవార్త : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా మైనార్టి సంక్షేమ కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మైనార్టి సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి పూర్తి అదనపు భాధ్యతలను చేపట్టారు. జిల్లా బిసి అభివృద్ధి అధికారిగా కొనసాగుతూనే ఇక్కడ కూడా అదనపు భాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న మైనార్టి సంక్షేమ పథకాలను మైనార్టిలకు పకడ్బందీగా అమలు చేస్తామని మైనార్టి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

చిద్రుప్పలో గ్రామ సభ సక్సెస్

కంది, డిసెంబరు 21, ప్రభాతవార్త:
మండలంలోని చిద్రుప్ప గ్రామంలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆయిల్ ఫామ్ పథకాలపై వ్యవసాయ అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు చర్చించారు. ఉద్యాన వన శాఖ అధికారి శైలజ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుకు సంబంధించ మొక్కలు, డ్రిప్, అంతర్‌పంటలకు సబ్సిబీ లభిస్తుందన్నారు. ఆయిల్ ఫాం సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, ఏఈఓ స్వాతి, గ్రామ రైతులు ముత్యాలు, గణేశ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు

జహీరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో రద్దీ రోజు రోజుకు పెరుగుతుండటం, వాహన చోదకులు ప్రయాణానికి ఇబ్బందులు పడుతుండటంతో జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె శ్రీకాంత్ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. జాతీయ రహదారి నుంచి వన్ వే ట్రాఫిక్‌ను గురువారం నుంచి అమలు ఆరంభం అయింది. బస్టాండు నుంచి సింధు హోటల్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే వాహనాలు మాత్రమే వెళ్లాలని, తహసీల్దార్ కార్యాలయం నుంచి వచ్చే వాహనాలను జైభవాని హోటల్ వద్ద నుంచి వెంకటేశ్వర షాపింగ్ మాల్ వైపు నుంచి బస్టాండ్ వైపుకు వాహనాలు వెళ్లాల్సి ఉంటుందని ఎస్ఐ శ్రీకాంత్ వివరించారు. వాహన చోదకులు పోలీసులకు సహకరించి తమ ప్రయాణం ప్రశాంతంగా ముగిసేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

రంజోల్‌లో ప్రాజెక్టుల ప్రదర్శన అద్భుతం

రంజోల్ పాలిటెక్నిక్‌లో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:
పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలోని సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం సృజన (ప్రాజెక్టు ఎగ్జిబిషన్) టెక్ ఫెస్ట్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, గజ్వేల్, నర్సాపూర్, జోగిపేట చేగుంట కళాశాలకు చెందిన మకానిక్ విభాగానికి చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొని ప్రదర్శించిన ప్రదర్శనలు అద్భుతమని చెప్పవచ్చు. ఒక్కో ప్రదర్శనను 5 మంది విద్యార్థులు పాల్గొని పరిశీలకుకలు యంత్రం పనితీరుపై వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది. మెకానిక్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో జహీరాబాద్ విద్యార్థులు మలపర్సప్ సీవింగ్ యంత్రం, గజ్వేల్ విద్యార్థులు వైర్లెస్ మల్టి పర్పస్ అగ్రికల్చర్ రోబో, జోగిపేట విద్యార్థులు స్క్రాప్‌తో స్కూటర్ తయారీ, గోమారం విద్యార్థులు రోబోటిక్ ఆర్క్‌లతో పాటు విద్యార్థులు పలు ప్రదర్శనలు ప్రదర్శించారు. తాము తయారు చేసిన ఆవిష్కరణలను వినియోగంలోకి తీసుకువస్తే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులు పరిశీలకులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను బీవీఆర్ఐటీ డీన్ కొమురయ్య, మెకానిక్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, మహీంద్రా కర్మాగారం అధికారులు మురళీక్రిష్ణ, మహేశ్వర్‌రెడ్డిలు పరిశీలకులుగా వివరించారు. ప్రాజెక్టు ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుకరించారు. జహీరాబాద్, గజ్వేల్ కళాశాలల విద్యార్థులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జహీరాబాద్ విద్యార్థులు ప్రదర్శించిన మల్టిపర్పస్ సీవింగ్ యంత్రం ప్రథమ స్థానంలో, గజ్వేల్ విద్యార్థులు ప్రదర్శించిన వైర్లెస్ మల్టిపర్పస్ అగ్రికల్చర్ రోబో ప్రదర్శన ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ జగదంబమాత దేవాలయం వార్షికోత్సవం వేడుకలు

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త ఃఃః